క్లుప్తంగా

దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ


పరీక్షిస్తున్న ఫిజియోథెరపీ వైద్యుడు

తానూరు: మండల కేంద్రంలోని భవిత విద్యావనరుల కేంద్రంలో 22 మంది దివ్యాంగ విద్యార్థులకు మంగళవారం ఫిజియోథెరపీ నిర్వహించారు. వారిని పరీక్షించి మందులు పంపిణీ చేసినట్లు ఫిజియోథెరపీ వైద్యుడు శ్రీనివాస్ తెలిపారు. ప్రతీ మంగళవారం భవిత విద్యావనరుల కేంద్రంలో వైద్యశిబిరం ఉంటుందని పేర్కొన్నారు. ఈ శిబిరానికి దివ్యాంగ విద్యార్థులు హాజరై వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఐఆర్‌టీ భూమన్న, రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


ప్రారంభిస్తున్న డీఎల్పీవో సుదర్శన్

కుంటాల: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు డీఎల్పీవో సుదర్శన్ పేర్కొన్నారు. మండలంలోని సూర్యాపూర్ గ్రామంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది కలగకుండా ప్రతీ గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో ఎంఏ రహీంఖాన్, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ఉపాధి' కల్పించాలి


నర్సరీని పరిశీలిస్తున్న ఈజీఎస్ ఏపీవో

తానూరు: వంద రోజులు పూర్తికాని ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని సిబ్బందికి ఈజీఎస్ ఏపీవో గంగాధర్ పేర్కొన్నారు. మండలంలోని జౌలా(బి) గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. జాబ్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే అందించి పని కల్పిస్తామన్నారు. వంద రోజులు పూర్తిచేసిన కూలీలకు ఏప్రిల్ 1 నుంచి గ్రామాల్లో ఉపాధి పనులు కల్పిస్తామని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. నర్సరీలో పండ్లు, పూలతోపాటు వివిధ రకాల మొక్కలు నాటించేలా చూడాలన్నారు. ఏటీ శివరాజ్, పంచాయతీ కార్యదర్శి మతిన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ పనులు త్వరగా ప్రారంభించాలి

భైంసాటౌన్: పట్టణంలోని అయ్యప్పనగర్‌లో మార్కండేయ ఆలయ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని సంఘ సభ్యులు కోరారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు జి.విఠల్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి రూ.36 లక్షల నిధులు మంజూరయ్యాయని, టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. ఈ మేరకు అప్రూవల్ కాపీని సంఘ సభ్యులకు అందజేశారు. నిధుల మంజూరుపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు మహేశ్, సలహాదారు కాశీరాం, సభ్యులు ధర్మపురి, సాయినాథ్, మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ తోట రాము ఉన్నారు.

ప్రొసీడింగ్ అందజేత


ప్రొసీడింగ్ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే

భైంసారూరల్: పంచాయతీరాజ్ శాఖ ద్వారా మండలంలోని బోసి గ్రామానికి సీసీ రోడ్డు, డ్రెయిన్ల కోసం మంజూరైన రూ. 14 లక్షల ప్రొసీడింగ్ కాపీని మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మంగళవారం గ్రామస్తులకు అందజేశారు. దేగాం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నివాసంలో అందించారు. నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ ఉత్తం బాలేరావు, గ్రామస్తులు నాగేశ్, గంగాధర్, నర్సయ్య, గంగాధర్, సంజయ్, రమణాగౌడ్, సాయి ఉన్నారు.


లక్ష్మణచాంద సమీపంలో..


కనకాపూర్ సమీపంలో


పొట్టపెల్లి సమీపంలో

వేసవిలో నిలువ నీడై

లక్ష్మణచాంద: గత ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు నేడు వృక్షాలై నీడనిస్తున్నాయి. గత మూడేళ్ల క్రితం మండలంలోని కనకాపూర్ నుంచి లక్ష్మణచాంద వరకు డబుల్ రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. అటవీశాఖ ఆధ్వర్యంలో సుమారు 5 కి.మీ వరకు దాదాపు 2 వేల మొక్కలు నాటగా నేడు వృక్షాలుగా ఎదిగి నీడనిస్తున్నాయి. మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రయాణికులు, ప్రజలు మండు వేసవిలో ఈ చెట్ల వద్ద సేదతీరుతున్నారు. అదేవిధంగా మొక్కజొన్నలు ఆరబెట్టిన రైతులకు ఈ చెట్లే నీడనిస్తున్నాయి.

పరిహారం ఇప్పించండి

- చేలలో షార్ట్ సర్క్యూట్‌తో పంట ఉత్పత్తులు బుగ్గి
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు


అందాకూర్ శివారులో నూర్పిడి చేసేందుకు ఉంచిన మొక్కజొన్న, పక్కనే ట్రాన్స్‌ఫార్మర్

కుంటాల: ఆరుగాలం శ్రమించి పంటల సాగు చేస్తున్న రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. పంట విత్తినప్పటి నుంచి చీడపీడ బెడదతో దిగుబడి రాక నష్టాలు చవిచూడాల్సి వస్తోంది. పంట పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. చేతికొచ్చిన పంట ఉత్పత్తులు షార్ట్ సర్క్యూట్ కారణంగా బుగ్గిపాలవుతున్నాయి. అయినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిహారం అందడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి ఆదుకొని పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.

గతేడాది జరిగిన సంఘటనలు..

- మండలంలోని ఓలా గ్రామానికి చెందిన అమీరొద్దీన్ యాసంగిలో రెండెకరాల్లో మొక్కజొన్న సాగు చేశాడు. పంట చేనులో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉడత గుడ్లు పెట్టగా అటు, ఇటు వెళ్లే క్రమంలో విద్యుత్ తీగల నుంచి నిప్పురవ్వలు పడి అర ఎకరం దగ్ధమైంది. సుమారు రూ.30 వేల నష్టం వాటిల్లింది.
- ఓలా గ్రామానికి చెందిన మహమ్మద్ లతీఫ్ రెండెకరాల్లో మొక్కజొన్న సాగు చేయగా..ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో రూ.45 వేల నష్టం వాటిల్లింది.
- అంబకంటి గ్రామానికి చెందిన చాకలి శంకర్ నూర్పిడి చేసేందుకు మొక్కజొన్నను కుప్ప వేసి ఉంచాడు. విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగలి నిప్పురవ్వలు కుప్పపై పడడంతో దగ్ధమైంది. రూ.1.50 లక్షల నష్టం వాటిల్లిందని రైతు పేర్కొన్నాడు.
- కుంటాలకు చెందిన అముదారి కృష్ణ మొక్కజొన్నను నూర్పిడి చేసేందుకు ఉంచాడు. చేనుపై ఉన్న విద్యుత్ తీగలు గాలికి ఒకదానికి ఒకటి తగలి పంట బుగ్గిపాలై రూ.2 లక్షలు నష్టం వాటిల్లింది.
- కుంటాలకు చెందిన బోనగిరి కృష్ణుడు.. మొక్కజొన్నపై విద్యుత్ తీగల నుంచి నిప్పురవ్వలు వచ్చి పడడంతో రెండెకరాలు దగ్ధమైంది. రూ.1.20 లక్షల నష్టం జరిగింది.

జాగ్రత్తలు పాటించాలి

- పంటలను కాపాడుకునేందుకు అప్రమత్తత చాలా అవసరమని విద్యుత్ అధికారులు జాగ్రత్తలు సూచిస్తున్నారు.
- పొలంలో మోటార్లు, స్విచ్‌లు సరిగా ఉంచేలా చూసుకోవాలి.
- పశువులు, పిల్లలను విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచాలి.
- విద్యుత్ పరికరాలకు మంటలు వ్యాపిస్తే సరఫరా నిలిపివేసి, సాంకేతిక నిపుణుడిని సంప్రదించాలి.
- నీటిని విద్యుత్ బాగా గ్రహిస్తుంది. తడిచిన నీటితో పరికరాలు ముట్టకూడదు.
- పొలంపై ఉన్న విద్యుత్ తీగలను గమనించాలి.

సర్వే చేయలేదు



ప్రమాదవశాత్తు గతేడాది మొక్కజొన్న పంట దగ్ధమై నష్టం వాటిల్లింది. అధికారులు ఇప్పటివరకు సర్వే చేయలేదు. రైతులకు పరిహారం అందేలా చూడాలి.

– మహమ్మద్ లతీఫ్, రైతు, ఓలా

అప్రమత్తంగా ఉండాలి

పొలాల్లో విద్యుత్ తీగలు, ట్రాన్స్ ఫార్మర్లను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. ప్రమాదాలు జరగకుండా కృషి చేస్తాం. రైతులు అప్రమత్తంగా ఉంటే పంట ఉత్పత్తులను కాపాడుకోవచ్చు.

– అజీమొద్దీన్, ఇన్‌చార్జి, విద్యుత్ ఏఈ

ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలపాలి


మాట్లాడుతున్న ఆర్డీవో కోమల్‌రెడ్డి

భైంసాటౌన్: ఓటరు జాబితా సవరణకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని ఆర్డీవో కోమల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా లేదా తహసీల్దార్ కార్యాలయాల్లో సంప్రదించి సవరించుకోవచ్చన్నారు. అలాగే జనవరి 1, 2025 నాటికి పద్దెనిమిదేళ్లు నిండినవారు కొత్త ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, డీటీ ముత్యం, డివిజన్ డేటా ఆపరేటర్ వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలి


శ్రీహరిరావుకు వినతిపత్రం అందజేస్తున్న రాంపూర్ ఆదివాసీ గూడెం ప్రజలు

నిర్మల్‌చైన్‌గేట్: మామడ మండలం వాస్తాపూర్ పంచాయతీ పరిధి రాంపూర్ ఆదివాసీ గూడెం గ్రామానికి త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు క్యాంపు కార్యాలయంలో ప్రజలు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పెంబి మండలం నుంచి తమ గ్రామానికి సింగిల్ ఫేజ్ విద్యుత్ ఉందని, దీంతో పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాపోయారు. స్పందించిన డీసీసీ అధ్యక్షుడు వెంటనే విద్యుత్ డీఈ నాగరాజుతో గ్రామానికి త్రీఫేజ్ విద్యుత్ ఏర్పాటు చేయాలని కోరారు.

శ్రీహరిరావుని కలిసిన నయీముల్లా ఖాన్

జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏజీపీగా నియమితులైన పట్టణంలోని నగరేశ్వరవాడకు చెందిన నయీముల్లాఖాన్ మంగళవారం డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావును ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్‌రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్‌లీడర్ అయ్యన్నగారి పోశెట్టి, న్యాయవాది గాజుల రవికుమార్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అతిక్ అహ్మద్, అబ్రార్ ఫిర్దోస్ ఉన్నారు.

'అడెల్లి'లో దుకాణాల వేలం

సారంగపూర్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీఅడెల్లి మహాపోచమ్మ ఆలయం ప్రాంగణంలో నిర్వహించే వివిధ దుకాణాలకు దేవాదాయ శాఖ నిర్మల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రంగు రవికిషన్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం వేలం నిర్వహించారు. ఏడాది కాలపరిమితితో ఒడిబియ్యం సేకరణ హక్కులను రూ.2.25 లక్షలకు, చీరలు, కనుములు పోగు చేసుకునే హక్కును రూ.4.90 లక్షలకు కేటాయించారు. ఇతరములు–2 అనే హక్కునకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతో ఈనెల 26న మరోమారు వేలం నిర్వహించాలని నిర్ణయించినట్లు ఈవో రమేశ్ తెలిపారు.

బీఆర్‌ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టు

ఖానాపూర్: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ధర్నా, నిరసనలు నిషేధిస్తూ వీసీ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని బీఆర్‌ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో పోలీసులు మంగళవారం నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో నాయకులు మునుగూరి ప్రణీత్, మహిపాల్, కరిపె సాయి, కృష్ణ, లాజర్, వంశీ, తదితరులు ఉన్నారు.

జాసర: మండలకేంద్రంలో బీఆర్‌ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. దత్తపురం రవి, ఎం.సాయికృష్ణ, ఎస్.కె వాజిద్ తదితరులు ఉన్నారు.


కడెం: పోలీసుస్టేషన్‌లో నాయకులు

కడెం: అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. బీఆర్‌ఎస్ యూత్ మండలాధ్యక్షుడు కమ్మలస్వామి మాట్లాడుతూ అరెస్టులతో బీఆర్‌ఎస్ పోరాటాన్ని అపలేరన్నారు. నరేశ్, రవి, అతీక్, సుదన్, తదితరులు ఉన్నారు.

వీడ్కోలు హంగామా

కుంటాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఫ్యాషన్ షో, నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉపాధ్యాయులతో సరదాగా గడిపి గ్రూప్ ఫొటో దిగారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఎంఈవో ముత్యం సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోన్: సోన్, వెల్మల్ బొప్పారంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. హెచ్‌ఎంలు ఆరాధన, నాలం విద్యాసాగర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గోదావరి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాజేశ్వర్, గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించినట్లు హెచ్‌ఎం పార్థసారధి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విభాగ్ సహా కార్యదర్శి దామోదర్, జిల్లా కోశాధికారి సుదర్శన్, సమితి అధ్యక్షుడు రవీంద్రనాథ్ పాండే, సమితి ఉపాధ్యక్షుడు ముత్యాల కిషన్, పాఠశాల కార్యదర్శి కందిమానాజీ, సహా కార్యదర్శి వేదపాఠక్, నిశికాంత్, హన్మండ్లు పాల్గొన్నారు.


ఫ్యాషన్ షోలో విద్యార్థినులు

సంక్షిప్త వార్తలు

సీఐగా బాధ్యతల స్వీకరణ


గోవర్ధన్‌రెడ్డి

సోన్: నూతన సీఐగా గోవర్ధన్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ ట్రాన్స్‌కో సీఐగా పనిచేసిన ఈయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. సోన్ సీఐగా పనిచేసిన నవీన్ కుమార్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన గోవర్ధన్‌రెడ్డికి ఎస్సై గోపీ, సిబ్బంది స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పసుపు నాణ్యత కోల్పోకుండా చూసుకోవాలి

పెంబి: రైతులు పసుపును ఎక్కువగా ఉడికించడం వల్ల నాణ్యత కోల్పోయి మార్కెట్‌లో గిట్టుబాటు ధర రాకపోవచ్చని మండల వ్యవసాయ అధికారి నవీన్ నాయక్ అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో పసుపు ఉడికించే యంత్రంలో పసుపుని మంగళవారం పరిశీలించారు. పసుపు ఉడికించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు సంఘాలుగా ఏర్పడితే నాణ్యమైన పసుపుని ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్ముకునేందుకు వీలుగా వివిధ జాతీయ సంస్థలు రైతులకు తోడ్పాటు అందిస్తున్నాయన్నారు. ఇందులో ఏఈవో రాజ్‌కుమార్, రైతులు ఉన్నారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

దస్తురాబాద్: వేసవిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని ఏడీఈ టి.శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని బుట్టాపూర్ సబ్‌స్టేషన్‌లో నూతనంగా వీసీబీలను మంగళవారం ప్రారంభించారు. విద్యుత్ ఫీడర్లలో అవంతరాలు వచ్చినప్పుడు విద్యుత్ సరఫరా నిలిపివేయకుండా వీసీబీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రతీ సబ్‌స్టేషన్‌లో ముందస్తు జాగ్రత్తలు పాటిస్తున్నామన్నారు.

ధర్నాకు బయల్దేరిన జీవిత బీమా ఏజెంట్లు

నిర్మల్‌టౌన్: ఐఆర్డీఏ భారతీయ జీవిత బీమా అవలంబిస్తున్న మొండివైఖరికి నిరసనగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో బుధవారం జరిగే ధర్నాకు జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ కార్యాలయం నుంచి నిర్మల్ శాఖ ఏజెంట్లు మంగళవారం బయల్దేరి వెళ్లారు. ఇందులో ఏజెంట్ల సంఘం అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాధికారి వినోద్‌కుమార్, చిన్నయ్య, మల్లేశం, బ్రహ్మవత్ రామారావు, శ్రీనివాస్, రాజేశ్వర్, శ్రీనివాస్, దాదాపు 50 మంది ఉన్నారు.

బీమా చెక్కు అందజేత

లోకేశ్వరం: మండలంలోని మన్మద్ గ్రామంలో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీలో మంగళవారం బీమా చెక్కు అందించారు. తురాటి గ్రామానికి చెందిన విఠల్ పాలసీ చెల్లించి ప్రమాదవశాత్తు మృతిచెందాడు. భార్య రాణికి రూ.12.64 లక్షల చెక్కును ఏజీఏం సతీశ్‌కుమార్ అందజేశారు. డీఏం రాకేశ్, రవి, జెడ్ల నారాయణ, జైసాగర్ తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడలో రజక సంఘం నుంచి పోచమ్మ ఆలయం వరకు రూ.9 లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులు మంగళవారం ప్రారంభించారు. మాజీ సర్పంచ్ చెన్న మహేశ్, నాయకులు పాపెన్ రాజేశ్వర్, నాకిడి నవీన్, దీక్షిత్ పటేల్ పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటుకు సంప్రదించండి

నిర్మల్‌టౌన్: వేసవి సీజన్ దృష్ట్యా పట్టణ ప్రజలకు తాగునీరందించడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనుకునేవారు నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవచ్చని సూచించారు. వివరాలకు సెల్ 701 3688237 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక

ఖానాపూర్: మండలంలోని గోడలపంపు, పాత ఎల్లాపూర్ గ్రామాల్లోని బీజేపీ గ్రామ 195వ బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని మండల అధ్యక్షుడు ఉపేందర్ తెలిపారు. అధ్యక్షుడిగా కరిపె శ్యాం, కార్యదర్శిగా గంగాధర్ ఎన్నికయ్యారు. పాత ఎల్లాపూర్‌లోని బీజేపీ 187వ బూత్ కమిటీని ఎన్నుకున్నామని ఉపేందర్ తెలిపారు. అధ్యక్షుడిగా బత్తుల నారాయణ, కార్యదర్శిగా మేడి మల్లేశ్ ఎన్నికయ్యారు.

21న వారసంత వేలం

లోకేశ్వరం: మండల కేంద్రంలో ప్రతీ ఆదివారం నిర్వహించే వారసంత వేలం పాటను ఈనెల 21న ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నామని గ్రామ కార్యదర్శి రాజేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈవేలంలో పాల్గొనేవారు రూ.10 వేల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్: రాజీవ్ యువవికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా నాయకుడు పాలంపెల్లి సచిన్, మండల అధ్యక్షుడు మోర్తాటి వంశీ కోరారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించిందన్నారు.

వర్మీ కంపోస్టుపై అవగాహన

ముధోల్: మండలంలోని తరోడ గ్రామ రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు వర్మీ కంపోస్టుపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ విజయలక్ష్మి మాట్లాడుతూ వర్మీ కంపోస్టు తయారు చేసుకుని పొలంలో వాడితే పంటలు సమృద్ధిగా పండుతాయన్నారు. సేంద్రియ ఎరువులను వాడి అధిక దిగుబడి పొందాలన్నారు. ఉపాధి కూలీలకు వంద రోజులు పని కల్పించేలా చూడాలని ఏపీవో శిరీషకు సూచించారు. ఎంపీడీవో శివకుమార్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

భైంసారూరల్: సమాజానికి విద్య, వైద్యం ఎంతో అవసరమని వైద్యుడు విజయానంద్ అన్నారు. మండలంలోని పేండ్‌పెల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఉన్నత విద్య అభ్యసించడం ద్వారా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వైద్యులను సంప్రదించాలన్నారు. మానసిక వైద్య నిపుణుడు డా.సురేశ్, హెచ్‌ఎం అమృతం, ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

సన్మానం

కుంటాల: మండలంలోని లింబా(కె) గ్రామానికి చెందిన ప్రదీప్ ఇటీవల వెలువడిన గ్రూప్–2 ఫలితాల్లో 374.5 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 362 ర్యాంకు సాధించాడు. మంగళవారం గ్రామస్తులు ప్రదీప్ ఆయన తండ్రి విశ్వంబర్‌ను సన్మానించి అభినందించారు.

కాంగ్రెస్ ఒత్తిడితో అక్రమ కేసులు

ఖానాపూర్: పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్‌ఎస్ నాయకులపై కాంగ్రెస్ నేతల ఒత్తిడితో పోలీసులు అక్రమ కేసులు బనాయించారని ఆ పార్టీ నాయకులు ఆరోపించారు. పట్టణంలోని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ జెడ్పీటీసీ రామునాయక్ మాట్లాడారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేసిన కాంగ్రెస్ నేతలపై కేసులు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. కేవలం బీఆర్‌ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించిన పోలీసులపై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు రాజగంగన్న, గౌరీకర్ రాజు, నాయకులు కొక్కుల ప్రదీప్, పుప్పాల గజేందర్, కారింగుల సుమన్, సుమిత్, మహేందర్, రాకేష్, శ్రీకాంత్, మనోజ్, కృష్ణ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ పంటల పరిశీలన

ఖానాపూర్: మండలంలోని పాత ఎల్లాపూర్, దిలావర్‌పూర్ గ్రామాలతోపాటు కడెం మండలం నచ్చన్‌ఎల్లాపూర్‌లో రైతులు సాగుచేస్తున్న ఆయిల్ పామ్ పంటలను ఉద్యానవన శాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల సాగు, దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించారు.నిర్మల్ డీహెచ్‌ఎస్‌వో రమణ, కడెం హెచ్‌వో స్పందన, కంపెనీ ప్రతినిధులు ఉన్నారు.

వారసంత ప్రారంభం

కుంటాల: వారసంతల ఏర్పాటుతో ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వీడీసీ చైర్మన్ ముత్యం రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని లింబా(కె) లో మంగళవారం వారసంతను ప్రారంభించారు. వినియోగదారులు సంతను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సంతకు వచ్చిన వ్యాపారులను సన్మానించారు.

మందకృష్ణ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఖానాపూర్: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ సాధన కోసం ముందు పోరాడిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ ఫ్లెక్సీకి పట్టణంలోని జగన్నాత్‌రావు చౌరస్తాలో మంగళవారం రాత్రి క్షీరాభిషేకం నిర్వహించారు. నాయకులు మురళి, శంకర్, గంగాధర్, ప్రణీత్, రాజన్న, మోహన్, దేవేందర్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, ప్రవీణ్, శశి, తేజ, శివకృష్ణ, రాజేశ్వర్, నందకుమార్ ఉన్నారు.